# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, ఫిబ్రవరి 15, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- I నంబరు -- 2

శక సంవత్సరం – 1933, మాఘం –26

**WEDNESDAY, THE 15th FEBRUARY, 2012**

**13 L.A. IX SESSION, VOL— I No. - 2**

**26 - Magh, 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |

చీఫ్ రిపోర్టర్ ః శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(9వ సమావేశం : రెండవ రోజు)

బుధవారం, ఫిబ్రవరి 15, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

3. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

4. ప్రభుత్వ తీర్మానము

''సెజ్'' లకు భూకేటాయింపులలో జరిగిన అవకతవకలపై విచారణ జరుపుటకు ఉభయ సభల సభ్యులతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేయుట గురించి

5. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

------------

### ంధ్రప్రదేశ్ శాసన సభ

### బుధవారం, ఫిబ్రవరి 15వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఉ.

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.SPEAKER: I am in receipt of Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri Eatala Rajender Garu and others and Sri Laxminarayana Garu regarding the need to adopt a resolution for the formation of a separate Telangana State is disallowed. May I advise that an Adjournment Motion which is disallowed cannot come up again in the same Session. Please try to understand the Rules of the House. You cannot repeat the Adjournment Motion.

2. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the need to declare Pranahita-Chevella as a National Project and complete the same immediately is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the need to provide immediate relief measures in the Mandals declared as drought affected areas is disallowed.

(ఈ దశలో తెలుగుదేశం మరియు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు ' మద్యం మంత్రులను తొలగించాలి ' ' ఏసీబీ నివేదికలు బయట పెట్టాలి ' అంటూ నినాదాలు చేస్తూ ' అవినీతి మంత్రులకు కొమ్ము కాస్తున్న ముఖ్యమంత్రి ' ' మద్యం మంత్రులను తొలగించాలి' అని వ్రాసివున్న పేపర్ ప్లకార్డులు ప్రదర్శించారు. తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు ' తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై శాసన సభలో వెంటనే తీర్మానం చేయాలి ' పార్టీలన్నీ తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి, సకల జనుల సమ్మె సందర్భంగా తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికుల పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలి ' అనే పేపర్ ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. ఇదే సందర్భంలో బిజెపి పార్టీ సభ్యులు 'తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై పార్లమెంటులో బిల్లు పెట్టాలని శాసన సభలో తీర్మానం చేయాలి' అని వ్రాసివున్న పేపర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ స్థానాల వద్ద నిలబడ్డారు. సీపీఐ (ఎం)

పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి 'వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలి' అని వ్రాసి ఉన్న పేపర్ ప్లకార్డును ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: All the Adjournment Motions are disallowed. I request all the Members to please co-operate. We have lost one precious day. Let us go on with the business of the House. Let us take up the question hour.

(INTERRUPTIONS)

I thought you will co-operate today. Please resume your seats. Let us take up the question hour.

(INTERRUTIONS CONTINUED)

మీరు లేవనెత్తిన అంశాలన్నింటి మీద సభలో జరిగే చర్చల్లో పాల్గొని సభ దృష్టికి తీసుకురండి. You can debate this in the Motion of Thanks to the Governor's Address. ఆ సందర్భంలో మీరు మాట్లాడండి. You are welcome to exercise your option. Please use the forum. Please co-operate.

(అంతరాయం)

(తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యులు 'మద్యం మంత్రులను తొలగించాలి' 'ఏసీబీ నివేదికలు బయటపెట్టాలి' అంటూ నినాదాలు కొనసాగించారు. )

Please co-operate.

(అంతరాయం)

I request the Members to please resume their seats. Let us take up the question hour. Please co-operate.

(తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యులు 'మద్యం మంత్రులను తొలగించాలి' ఏసీబీ నివేదికలు బయటపెట్టాలి అంటూ పదే పదే నినాదాలు చేయసాగారు)

అవునండీ.. మీరు చర్చల్లో పాల్గొని ఈ అంశాలన్నింటి మీద మాట్లాడండి.

(అంతరాయం)

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు 'ఆరవ పేజీ బయట పెట్టాలి' అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ డి.శ్రీధర్‌బాబు (శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి) ః అధ్యక్షా, తమరి ద్వారా నేను గౌరవ ప్రతిపక్ష పార్టీ సభ్యులను కోరుతున్నాను. They can come in any form. We are ready to answer. వారు ఎక్సైజ్ విషయం మాట్లాడమంటున్నారు. We are ready to answer them. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో వారు మాట్లాడే అవకాశం ఉంది. ఇది కేవలం రాజకీయ పరంగా ఒక ఉద్దేశంతో చేస్తున్న కార్యక్రమం. దయచేసి.. వారు పట్టుకున్న ఆ పేపర్ ప్లకార్డులను చూడండి. సభాసాంప్రదాయాలకు విరుద్ధంగా ఎవరి ఇష్టారాజ్యంగా వారు ప్రదర్శిస్తున్నారు. దయచేసి.. వారిని కూడా కోరుతున్నాను. We are ready for any discussion. They can come in any form. We are requesting them. As a Minister for Legislative Affairs, my responsibility is to request them and I am requesting them. సభ సజావుగా సాగడానికి అందరు సహకరించాలి. వారు గానీ, వీరు గానీ అనేక అంశాల గురించి మాట్లాడాలనుకొంటున్నారు. మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. ఆ అవకాశాన్ని వినియోగించుకోమనండి సార్.

MR.SPEAKER: We have already lost one precious day. Please co-operate. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో వీటన్నింటి మీద మీరు మాట్లాడండి. డిబేట్ చేయండి.

(PANDEMONIUM PREVAILED)

I request the Floor Leaders to come to my Chambers for a meeting.

The House is adjourned for half an hour.

(Then the House adjourned at 9.07 a.m.)

మ.12.10

(The House Re-assembled at 12.10 P.M with the Hon'ble Speaker in the Chair)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(Some of the Members belonging to TDP and TRS rushed to the Podium with placards)

(ఈ దశలో కొందరు టి.డి.పి సభ్యులు "పేదల రక్తం తాగి 5 వేల కోట్లు దోచుకున్న దోషులను బయట పెట్టాలి" "అవినీతి మంత్రులకు కొమ్ము కాస్తున్న ముఖ్యమంత్రి" "మద్యం మామూళ్ల మత్తులో జోగుతున్న ముఖ్యమంత్రి" అని రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకుని పోడియం వద్దకు వెళ్లారు)

(కొందరు టి.డి.పి సభ్యులు మద్యం మామూళ్లపై ఎసిబి నివేదికలు బయట పెట్టాలి ","మద్యం మంత్రులను తొలగించాలి ", అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని స్పీకర్ పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు )

(కొందరు టి.ఆర్.ఎస్ సభ్యులు "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి" "పార్టీలన్నీ తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని స్పీకర్ పోడియం వద్ద నిలబడి " జై తెలంగాణ, జై జై తెలంగాణ" నినాదాలు చేయసాగారు )

(కొందరు టి.డి.పి సభ్యులు "మద్యం మంత్రులను తొలగించాలి" అని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: All the questions are postponed. All the papers included in the agenda are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A copy in each of the Annual Statements of the Kakatiya Urban Development Authority, Warangal for the years 2002-2003, 2003-2004, 2004-2005, 2005-2006 and 2006-2007 respectively, as required under Sec. 24(4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, along with reasons for delay.

2. A copy in each of the Annual Reports of the Andhra Pradesh Pollution Control Board for the years 2008-09 and 2009-10, as required under Section 39(2) of Water (Prevention & Control of Pollution) Act, 1974.

## ప్రభుత్వ తీర్మానము

### ''సెజ్'' లకు భూకేటాయింపులలో జరిగిన అవకతవకలపై విచారణ జరుపుటకు ఉభయ సభల సభ్యులతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేయుట గురించి.

Now, I request Sri Dronam Raju Srinivasa Rao to move the motion regarding Constitution of Joint Legislative Committee.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం – దక్షిణం): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ ఏర్పాటు గురించి చెప్పారు.

Sir, in accordance with Rule 196 of the Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, I beg to move:

"That this House do proceed to constitute with the concurrence of the Legislative Council a Joint Committee consisting of Members from this House and also Members from the Legislative Council, to enquire into the alleged irregularities in the allotment of land to SEZs".

MR.SPEAKER: Motion moved. The question is:

"That this House do proceed to constitute with the concurrence of the Legislative Council a Joint Committee consisting of Members from this House and also Members from the Legislative Council, to enquire into the alleged irregularities in the allotment of land to SEZs".

(PAUSE)

The Motion was adopted.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

I have tried to resolve this dead-lock for two hours. Please use your opportunity. please co-operate.

(INTERRUPTIONS)

దయచేసి మీరందరూ సహకరించండి. ఇది ప్రజలకు సంబంధించిన విషయం కనుక చర్చించుకోవడానికి ఇదొక మంచి అవకాశం. దయచేసి సభా సమయం వృథా చేయకుండా చర్చలో పాల్గొని సంబంధిత అంశాలపైన మాట్లాడండి. Please go back to your seats. Yes, Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, మా ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చకు సిద్ధమని అనేకసార్లు చెప్పడం జరిగింది. ప్రత్యేకించి ప్రధాన ప్రతిపక్షం లేవనెత్తిన అంశంపైన కూడా చర్చకు సిద్ధమని చెప్పడం జరిగింది. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ గనుక దయచేసి అన్ని పార్టీల వారిని సహకరించాలని కోరుతున్నాను. I would like to specifically mention Rule 23 of third paragraph in the Rule book..

“The discussion on the Address shall not be interrupted in the course of a sitting except as aforesaid or by an adjournment motion admitted under Rule 63”............

(INTERRUPTIONS)

MR.SPEAKER: I request all the Members to please co-operate. Let us resolve this dead lock. సభ సజావుగా జరుపుకుందాం. I request all Members to please go back to your seats. గవర్నర్ గారి ప్రసంగం మీద విస్తృతంగా చర్చించుకోవాలి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యంగా.........

(అంతరాయం)

MR. SPEAKER: When the Leader of the House is speaking, we must respect him.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి) ః అధ్యక్షా, ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం గాని ఇతర పక్షాలు గాని లేవనెత్తిన ఏ అంశంపైన అయినా మేం చర్చకు వెనుకాడటం లేదు. కానీ ఒక పద్ధతి ప్రకారం, రూల్స్ ప్రకారం, మన సభా సంప్రదాయాల ప్రకారం చర్చ జరగాలి. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవచ్చు.

మ.12.20

ఈ విధంగా మీరు సభను అడ్డుకుంటే ప్రయోజనం ఉండదు. ప్రతి అంశానికి సంబంధించిన సమాధానం ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉంది. దయచేసి అందరికీ మరోసారి మనవి చేస్తున్నదేమిటంటే, మీరు అడిగే ప్రతి అంశానికి సంబంధించిన సమాధానం ప్రభుత్వం వద్ద ఉంది. ప్రజా సమస్యలపై సభ్యులు అడిగే ప్రతి విషయానికి ప్రభుత్వం సమాధానం చెప్పడం జరుగుతుంది. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం అనేది ఒక అనవాయితీ అని సభ్యులందరికీ తెలుసు. రూల్స్ ప్రకారం, సభా సంప్రదాయాల ప్రకారం అందరం ప్రవర్తించాలి. అన్ని విషయాలను సభలో చర్చించుకుందాం. ఎక్కువ సమయం కేటాయించి సభలో అన్ని అంశాలు చర్చకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది. అందుకు మీ సహాయ సహకారాలు అవసరం. దయచేసి సభ్యులందరూ సహకరించవలసిందిగా మీ ద్వారా మరొకసారి వారిని కోరుతున్నాను ఎందుకంటే

ప్రస్తుతం జరిగే సమావేశాల్లో 31 పని దినాలు ఉన్నాయి. మనం అన్నింటినీ చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు.

మిస్టర్ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి గారు అన్ని విషయాలను గురించి ప్రస్తావించారు. I request the Members to please go back to your seats and participate in the Debate. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ఇలా సభకు అంతరాయం కల్గించొద్దు.

(అంతరాయం)

(టి.ఆర్.యస్. సభ్యులు, సర్వశ్రీ ఈటెల రాజేందర్, టి. హరీష్ రావు, కె. తారకరామారావు, కె. విద్యాసాగర్ రావు, ఎన్.ఓదేలు, డి. వినయభాస్కర్ తదితరులు "శాసన సభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని, రాజకీయ పార్టీలు ప్రజలకిచ్చిన వాగ్ధానాన్ని, మాటను నిలబెట్టుకోవాలని, తెలంగాణ అంశంపై ఎమ్మెల్యేలు స్పందించాలని, జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని వ్రాసిన ప్లకార్డ్స్ చేతబూని పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(అదే సమయంలో బి.జె.పి.కి చెందిన శ్రీ ఇ.లక్ష్మినారాయణ తన స్థానంలో నిల్చొని, "శాసన సభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని" వ్రాసి ఉన్న ప్లకార్డ్ చేతబూని నినాదాలు చేయసాగారు)

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్, కె.ఇ.ప్రభాకర్, ఎ.ప్రవీణ్ కుమార్ రెడ్డి, యన్.అమర్‌నాథరెడ్డి, శ్రీమతి పరిటాల సునీతమ్మ, శ్రీమతి తానేటి వనిత తదితరులు"ఎ.సి.బి. నివేదికను బయటపెట్టాలని, మద్యం మంత్రులు రాజీనామా చేయాలని, మద్యం మంత్రులను తొలగించాలని, ముఖ్యమంత్రీ, మద్యం మామూళ్ల మత్తులో నీ వాటా ఎంత?, అవినీతి మంత్రులకు కొమ్ముకాస్తున్న ముఖ్యమంత్రి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (నగరి) : (మైక్ లేకుండా) సార్, దయచేసి ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. పాలక పక్షం వైపు శాసన సభ వ్యవహారాలు నిర్వహించే మంత్రి గారికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. అదే విధంగా గౌరవ ప్రతిపక్షనాయకుడికి కూడా అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

MR.SPEAKER: Please call back your Members. I will give him time to speak. Please resume your seats. దయచేసి కూర్చోండి. మనం సభను సజావుగా నడుపుకోవాలి. సభ సజావుగా నడిపేందుకు అందరి సహాయ సహకారాలు అవసరం. దయచేసి సహకరించండి. సభా సంప్రదాయాలను మనం గౌరవించుకొని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క సభ్యుడికి ఉంది. ప్రభుత్వం ప్రతి అంశానికి సంబంధించిన చర్చకు సిద్ధంగా ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. దయచేసి సహకరించండి.

( తెలుగు దేశం మరియు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు పోడియం వద్ద నిల్చొని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): సర్, నాకు మాట్లాడేందుకు ఒక అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER: Rajender garu, you want the mike? I will give you but, call back your Members first.

(Interruptions continued)

Please don't loose the opportunity to debate. You have discussed on all the issues in the Floor Leaders meeting held in my chamber, for three hours but, you could not resolve it.

(Interruptions continued)

I have tried my best.

The House is adjourned to meet again tomorrow at 9.00 A.M.

(Then the House adjourned at 12.30 p.m. to meet again on 16th February, 2012 at 9.00 A.M.).